# హింస



సి. శ్రీనివాసశాస్త్రి

ఆత్మ చతువుతో చూడగల వారికిగాని నున్నటి ఆ నేల మీద నల్లటి ఆ ప్రాణి పడుతున్న అవస్థలు అర్థం కావు.

అనంత కోటి బ్రహ్మాండ విశ్వం అర్థం కానక్టే ఆ చిన్ని ప్రాణీ అర్థం కాదు— పుట్టినందుకు మాత్రమే బ్రతుకుతున్న అసంఖ్యాకులకి.

ఆ అసంఖ్యాకుల లిస్టులోంచి తప్పుకోడా

నికి చక్రవర్తిగారు ఇలా మధ్యనే ప్రయత్నాలు ప్రారంభించి పుంచడం చేత అంగుష్ట మాత్రం కూడా కాని ఆ జీవి ఆయనని ఇట్టే ఆకర్షించింది.

"బుల్లి ముండ" అని ముద్దుగా రిమార్క్ చేసుకున్నారు ఆయన మనసులో.

"పాపం, దాని కష్టాలు దానివి కాబోలు" అని నిట్టూర్చారు.


పొట్ట చిన్నదయినా, దాన్ని నింపడానికి చిన్న చిన్న కాళ్ళూ, చిన్న చిన్న చేతులూ దాని కున్నాయి. (వాటిని చేతులూ, కాళ్ళూ అనవచ్చునో లేదో చక్రవర్తి గారికి తెలియదు. ఆయన చదువుకొన్నది ఎకనమిక్స్, పని చేసింది బ్యాంకులో.)

ఆ చిన్న చిన్న చేతులూ, కాళ్ళూ ఆడిస్తూ నేల మీద మెల్లిగా కదులుతూ నోట కరచిన ఆహారాన్ని భారంగా లాక్కుపోతోందది.

దాని అవస్థలు చూస్తే చక్రవర్తిగారి హృదయం ద్రవించిన మాట వాస్తవం.

పార్వతమ్మగారు– అంటే చక్రవర్తిగారి పట్టపురాణి వెండి కడియాలు, కాలిమట్టెలూ లయబద్ధంగా చప్పుడు చేస్తూ వచ్చి, బంగారు గాజులు తమ హోదాకు తగినట్టు తగుమాత్రమే గలగల మనగా చేయి ఆడించి, మురిపెం మనోహరంగా ద్యోతకంచేస్తూ గడ్డం కింద ఓ చేయి ఆన్చి, "అమ్మాయి గుర్తు కొచ్చిం దేమిటండీ!?" అని ప్రశ్నించింది—చక్రవర్తిగారు కళ్ళు తుడుచుకోవాన్ని అపార్థం చేసుకొని.

చలి, ఎండా పోటీపడుతున్న జనవరి మధ్యాహ్నం. ప్రకృతిని తీరుబాటుగా అను



## రచయిత పరిచయం

ఆంధ్రభూమి దినపత్రికలో సబ్ ఎడిటర్ని. రాసిన కథకంటే రాయబోయే కథే ఎప్పుడూ "అన్ హెర్డ్ మెలొడీ" లా ఎక్కువ తియ్యగా ఉంటుందని రాయాలనుకున్న కథ ఏదీ రాయకుండా జాగ్రత్త పడుతుంటా- కాని ఒక్కోసారి ఒక్కో కథ పేదుగా పుట్టుకొస్తూ ఉంటుంది నన్ను ఓడిస్తూ. ఎన్నెన్నో ఆత్మహత్యలు (ఆంధ్రప్రభ ప్రథమ బహుమతి), గూడు చాలని సుఖం (జ్యోతి ప్రథమ బహుమతి). కష్టార్జితం (యువ శ్రీ చక్రపాణి నాలుగో అవార్డు). ఇప్పుడు మళ్లీ జ్యోతిలోనే "హింస" నా కథావిజయాలు. "పొంగేటి సంద్రాన...." ఇదే జ్యోతిలో నవలారచయితగా ఉదయించా.

శ్రీ టి. వెంకట్రామయ్య, శ్రీ శ్రీకంఠమూర్తి, శ్రీ కాశీపట్నం, శ్రీ పురాణం, శ్రీ రాచకొండ నాకు నచ్చిన రచయితలు. ఆధునికాంగ్ల సాహిత్యంలో మంచి ధోరణులు వదిలేసి చెడుని అనుకరిస్తూ రాసే వాళ్ళంతా నాకు నచ్చని రచయితలు.

ఫలించే వారికి అనుభవించినంతా సుఖం అందివ్వగల ఆ మధ్యాహ్నం ఇంటి గుమ్మం దగ్గర నడవాలో గేటు కివతల పూల మొక్కల మధ్యన వాలుకుర్చీలో చక్రవర్తి గారు వేదాంతం ఒలక బోస్తూ నవ్వారు.

"మనతో బాటు మన ఇంట్లో బ్రతుకు తున్న ఓ చిన్ని జీవిని చూశావోయ్. కుర్ర ముండ ఎంత ముద్దొస్తోందో తెలుసా....?" అన్నారు.

ఏవిటో అది అని పార్వతమ్మగారు వంటపూర్తి కావచ్చిన తీరుబాటుతో గుమ్మానికి చేరగిలబడి చక్రవర్తిగారు వినిపించబోయే అద్భుతాన్ని తెలుసుకోడానికి సిద్ధపడింది.

"అదిగో చూడు ...భగవంతుడు దానిక్కూడా ఎన్ని కష్టాలు పెట్టాడో చూశావా?....నీ సామ్రాజ్యం లోంచి ఓ చిన్న వస్తువుని అది దొంగిలించి యిలా ఈడ్చుకు పోతూ నా కంట పడింది," అని వేలు పెట్టి చూపించారు చక్రవర్తి గారు.

ఆయన చూపించిన వైపు చూసి, అది అద్భుతం కానందుకు కనుబొమ్మలు ముడిచి, "ఛస్....ఇంతా చేస్తే చీమా!" అని పెద్ద పెట్టున నవ్విం తరువాత పెదిమ విరిచిం దావిడ.

"అలా నవ్వకు. ప్రాణులు ఆహార సంపాదన కోసం పడే పాట్లలో ఎంత అందం, ఎంత కరుణ, ఎంత వేదాంతం వుందో తెలుసుకో" అని కళ్ళు అరమోడ్చారు చక్రవర్తిగారు.

చీమని చూసి పగలబడి నవ్విన పార్వతమ్మ జిజ్ఞాస లేని సామాన్యాతి సామాన్యురాలిలా కనిపించింది ఆ క్షణంలో ఆయనకి.

పశు పక్ష్యాదులకు లేనిదీ, మనిషి కున్నదీ ఏమిటి?

ఆలోచన.

అదెందుకు?


యుక్తాయుక్త విచక్షణకి, జ్ఞానకి.


ఆధునిక 17 జూవెల్స్ రిస్ట్ వాచ్
రు. 30 లకే పొందవచ్చును.



స్విస్ మోడల్, అల్ ప్రూఫ్, ఖచ్చితంగా వుండుటకొరకు ఆటోమెటిక్‌గా పరీక్షించబడిన 17 జూవెల్స్ విలువైన రిస్ట్ వాచి రు. 180 లకే పొందగలరు. మా అమ్మకం ప్రమోషన్ పథకం క్రింద రు. 30 లకే పొందగలరు. మీ ఆర్డరును హిందీ లేదా ఇంగ్లీషులో పంపి నిజాన్ని తెలుసుకోండి. అడ్వాన్సు అవసరం లేదు.

FIJI ELECTRONICS (5-30)
Nirmalpuri. Delhi-110024.




ఆవిడని అక్కడ గడపమీద కూర్చో బెట్టి వేదాంతసారాన్ని, ఆధ్యాత్మిక చింతనసీ ఆవిడ బుర్రలోకి ఎక్కించాలనీ, బెల్లం ముక్క నోటకరుచుకు పోతున్న ఈ కండ చీమ దేవుడి అద్భుతాల్లో ఒకటని ఆవిడ చేత ఒప్పించాలనీ చక్రవర్తిగారికి మహా పట్టుదలగా ఉంది.

పార్వతమ్మగారికి మాత్రం చీమ పరిస్థితి కన్నా చక్రవర్తిగారి పరిస్థితే ఎక్కువ బాధాకరంగా ఉంది.

పాపం మహారాజులా ఉద్యోగం వెలగబెట్టేవారు. బ్యాంకు వ్యవహారాల్లో మునిగి తేలుతూ ఉండేవారు. ఘనంగా ముద్దుల కూతురి పెళ్ళి చేశారు. అల్లుడికి బ్యాంకులో మంచి హోదాలో ఉద్యోగం వేయించారు. బ్యాంకులో మిగిలిన ఖాతా తమ ఇద్దరి జీవితాలకీ చాలు. సొంత ఇల్లు ఉండనే ఉంది. ఐతే రిటైర్మెంట్ మహామ్మారిలా వచ్చి పడింది. ఉద్యోగం చేసినప్పటి ఆ దర్జా లేవీ ఏవీ ?!

నిద్ర. పడకకుర్చీ—ఈ రెండే జీవితమైంది ఆయనకి అనుకుంది పార్వతమ్మగారు.

"ఏమీ తోచక వెర్రిమొర్రి ఆలోచనల్తో మనసు పాడు చేసు కుంటున్నారు" అంది భార్య హోదాలో మందలిస్తూ.

"మనసు పాడుచేసు కొంటున్నానా? లేదే! మనసుని మరమ్మత్తు చేసుకొంటున్నాను. ఇంతకాలం ప్రాపంచిక విషయాల్లో పడి కొట్టుకు పోయాను. వయసు రీత్యా ఇప్పటికి లభించిన విశ్రాంతిని సక్రమం చేసుకొంటున్నాను...." అన్నారు ధీమాగా చక్రవర్తిగారు, ఆమాట అంటుంటే ఆయన కళ్ళు తృప్తితో మెరిశాయి.

"ప్రాపంచిక విషయాల్లో పడికొట్టుకు పోవడం రైటే—కాని ప్రపంచజ్ఞానం మీకు బొత్తిగా అబ్బిందికాదు, వెధవ కండ చీమని పట్టుకొని మనఇంట్లో మనతో బాటు బ్రతుకుతున్న ప్రాణి అంటారేం ఖర్మ....ఇంటి నిండా చీమలే....బెల్లం డబ్బా దాచలేక చస్తున్నాను. సాయంత్రం క్లబ్బుకి వెళ్ళి వచ్చేటప్పుడు చీమలమందు పట్రాడం మరిచి పోకండి," అంది పార్వతమ్మగారు.

"రామ....రామ...." అంటూ చక్రవర్తిగారు కళ్ళూ చెవులూ రెండూ మూసుకున్నారు.

చెప్పొద్దూ, ఆయన ఓవర్ యాక్షన్ పార్వతమ్మగారికి సుతరామూ గిట్టలేదు. భర్తతో వాదనకి దిగితే ఆయన ఎలాగూ ఓడిపోతారని ఆమెకి తెలుసు. ఓడిపోయే

వారిని ఓడించడంలో ఉత్సాహం ఏముంటుంది? అందుచేత ఆయనతో ఆ విషయం మీద మరింక వాదించబుద్ధి కాలేదు ఆమెకు.

“భోజనానికి లేవండి” అంది.

“అప్పుడేనా....పేపర్ చదవడం ఇంకా పూర్తికాలేదు....” అంటూ కళ్ళజోడులో కళ్ళనీ, పేపర్‌లో ముఖాన్ని దాచుకున్నారు చక్రవర్తిగారు.

“వేళ పట్టున తింటే ఒంటికి మంచిదండీ అంటే వినరుకదా” అంటూ పార్వతమ్మగారు మళ్ళా వెండి కడియాలు విసుగ్గా మరకొంచెం ఎక్కువ చప్పుడు చేస్తూ వంటింట్లో వంటకాలకి తుది మెరుగులు దిద్దడానికి వెళ్ళిపోయింది.

నల్లచీమ ఎంత వరకూ ప్రోగ్రెస్ అయ్యిందో చూడ్డం కోసం పేపర్ లోంచి తల ఎత్తి నేల మీదికి చూసిన చక్రవర్తిగారు “హయ్యో పాపం” అని కించిత్తు బాధతో నిట్టూర్చారు.

ఓ అడుగు దూరం విజయవంతంగా ప్రయాణం చేసిన తరవాత నల్లచీమకి నేల మీద నీటి చారిక సముద్రంలా అడ్డొచ్చింది.

ఆ నీటి చారిక ప్రక్క నించి ఆహారాన్ని లాక్కుపోదామని దాని చిన్న బుర్రలో చిన్న ఐడియా పుట్టినట్టుంది — దారి ప్రక్కకి మార్చింది.

నీటి చారిక ప్రక్క నించి చీమ ప్రయాణం సాగించే ప్రయత్నంలో బెల్లం ముక్క వెళ్ళి నీళ్ళకి తగిలింది దాన్ని యివతలకి లాగడానికి చీమ కిందా, మీదా పడి లాభం లేక దాన్ని నీటి అంచున వదిలేసింది. ఆరాటంతో ఆ చీమ ఆహారం చుట్టూ ప్రదక్షిణాలు ప్రారంభించింది.

దాని ఆరాటం సూటిగా వచ్చి చక్రవర్తిగారి హృదయంలో జీవకారుణ్యపు కవాటాన్ని తెరిచింది.

వెంటనే ఆయన పేపరు పక్కకి మడిచి కళ్ళజోడు సరిచేసుకుని రెండడుగులేసి నీళ్ళ


బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!




ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ____________________
విలాసము ____________________
____________________ PIN ____________

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శ్రీరామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్

లోంచి బెల్లం ముక్కనీ ముని వేళ్ళతో ఇవతలకు లాగారు. తడిపోయేలా దానిని లుంగీ కొనకు అద్ది చీమ నోటికి అందించాడు.

చీమ మళ్ళా తన జైత్రయాత్ర ప్రారంభించింది.

○ ○ ○ ○

రావులుగాడి ఉజ్జోగానికి రిటైర్మెంట్ లేదు. అసలు వయసుతో నిమిత్తం లేని ఉద్యోగం వాడిది. వాడి కొలువుకి ఒక టైమూ, కాజువల్ లీవూ, సిక్ లీవూ లేవు.

వర్షంలో తడిసినప్పుడు లేదా ఎండలో మాడినప్పుడు, జ్వరం వస్తే నాలుగు రోజులు చూసి ఐదో నాడూ తగ్గకపోతే తన కాజువల్ లీవు లేదా సిక్ లీవు తానే గ్రాంట్ చేసుకుని పాకలో కుక్కి మంచం మీద ముడుచుకు పడుకుంటాడు. ప్రతిఫలంగా కొన్నాళ్ళు పస్తులుంటాడు.

రెండెకరాల కౌలు భూమి ఉజ్జోగం అంటే అంతే మరి.

అయ్యగారి పొలం ఏపుగా పెరిగి, దండిగా పండడం రివాజు. అయిపేజు ఏటేటా అయ్యగారికి గింజ కూడా బాకీ లేకుండా తీర్చిం తరవాత తక్కిన గింజలు పొలం మీద ఎరువులు, కూలి బకాయిల అప్పులు తీర్చడానికి సరిపోవడం యింకో రివాజు, హైపేజు, అప్పులు తీరిం తరవాత నాలుగు బస్తాలు ఇంట్లో తిండి గింజలకి మిగలడం గగనం.

ఐతే ఆ కష్టపాటుకి తన కుటుంబం చాలా ఏళ్ళుగా అలవాటు పడిపోయింది.

అయ్యగారోసారి ఆ పొలాన్ని పెద్ద భూస్వామికి అమ్మి పారేద్దామనుకున్నప్పుడు ఆయనగారి కాళ్ళా వేళ్ళాపడి బ్రతిమాలాడుతను-కడుపు మీద కొట్టొద్దు బాబూ అని.

"కలిగిన మహారాజులు డబ్బు అవసరమైతే ఏరే ఉపాయం సూసుకోండి," అని ఏడ్చాడుతను. తన కన్నీళ్ళకే కరిగాడో, లేక ఉన్న రెండెకరాల భూమీ అమ్మేస్తే ఆ వూరితో తాతలనాటి సంబంధం తెగిపోతుందని భయపడ్డాడో తెలియదుగాని అయ్యగారు అమ్మకం విరమించుకున్నాడు. అయిపేజుమాత్రం ఏటా మరో మూడు బస్తాలు ఎక్కువగా ఇచ్చుకోవాలని ఆనాడే షరతు పెట్టాడు, కాదనగలడా తను?


అప్పటినించీ అయ్యగారి పొలాన్ని మరింత జాగ్రత్తగా పెంచడం ప్రారంభించాడు. కలో గంజో పోసి పెంచిన కొడుకులు చేతి కందడంతో కూలీల ఖర్చు పెంచిన హైపేజు మేరకు తగ్గింది. ఇద్దరు కొడుకులూ, తనూ కలిసి పొలంలో మట్టి పిసుకుతున్నారు.

పొలంమీద అయిపేజుతో అయ్యగారు పట్నంలో పాతఇల్లు కొని బాగుచేశారు. గృహప్రవేశానికి తననీ పిలిస్తే ఇద్దరు కొడుకుల్ని వెంటబెట్టుకు వెళ్ళాడు తను.

అయ్యగారు మంచి అథారిటీ ఉన్న పెద్ద ఉజ్జోగేమో—ఆరోజు కొత్త ఇల్లంతా బుడ్డకార్లూ, ఖరీదైన జనంతో ఛెమఛెమలాడి పోయింది.

ఆ ఇల్లు చూసినప్పుడు తన కొడుకుల్ని చూసుకున్నట్లనిపించింది రావులగాడికి. పైకి అనకుండా తన మనసుకే చెప్పుకున్నాడు— "వోరేయ్ రావులూ! కోరుటులూ, సట్టాలూ, కౌల్దారీ పద్దతులూ అలా పడిశాయ్ కాబట్టి ఈ ఇంటిగేటు దగ్గర బోర్డుమీద చక్రవర్తిగారి పేరున్నదిగాని—అది నీదీ, నీకొడుకులదేన్రా" అని. ఆతరవాత అంతచెడ్డ ఆలోచన కలిగినందుకు దేవుడు నోటిదగ్గర అన్నం చెడగొడతాడేమోనని భయపడ్డాడు. మొత్తానికి తన ఆలోచన ఫలితమో ఏమో—ఆరోజున గృహప్రవేశానికి వచ్చిన పెద్ద పెద్దోళ్ళ భోజనాలయిం తరవాత మధ్యాహ్నం మూడింటిగ్గానీ తనకీ, కొడుకులకీ దొడ్లో "అసింటా" విస్తళ్ళు వేశారు, అదైనా—నెయ్యి లేకుండా....

ప్రస్తుతం రావులుగాడి బాధ అదికాదు. కౌలు కాగితంలో తన పేరుంటే ఉండే




మో గాని ఆ పొలానికి తనూ, కొడుకులూ వెట్టిచాకిరి చేస్తున్నారు కాదా? ఎదిగిన కొడుకులిద్దరికీ పెళ్ళిళ్ళు చేసేసి కోడళ్ళని తెచ్చుకోవాలని తను ఉబలాట పడుతున్న సంగతి అయ్యగోరికి తెలీదా?

అన్నీ తెలుసుండే ఈ ఉత్తరం రాశారు.

"కౌలు వదులుకోరా....తుఫాను దెబ్బకి పంట పండలేదని నా అయివేజు ఎగ్గొటి నందుకు శిక్ష అనుభవించరా .... నువ్వూ, నీ కొడుకులూ, రాబోయే కోడళ్ళూ కట్టగట్టుకుని గోదాట్లో దిగండా్రి...." అంటూ యీ ఉత్తరం రాశారు అమ్మగోరు.

అదీ రావులుగాడి బాధ.

ఈ రోజు పట్నం వెళ్ళి అయ్యగోర్ని మరోసారి కాళ్ళా వేళ్ళావడి కౌలు నించి తనని తప్పించవద్దని వేడుకోడానికి బయలుదేరాడు వాడు.

ం ం ం ం

"భూమి తగాదాలో నలుగురు హరిజనుల హత్య .... గోదావరంలో కుల తగాదాలు ప్రజ్వలన...."

పేపర్ లో వార్తని ఆత్రింగా చదివి దీర్ఘంగా నిట్టూర్చారు చక్రివర్తిగారు.

ఏమి ప్రభుత్వాలో ఏమో....భూముల పంపిణీ అంటూ వోటు కోసం పేద జనాన్ని మభ్య పెట్టి కార్చిచ్చురగిలించారు. వోటు గుంజుకుని గద్దె ఎక్కాం తరవాత ఒకటీ, అరా భూములు పంచి నిమ్మకు నీరెత్తినట్టు కూర్చున్నారు.

ఏళ్ళ తరబడి సంక్రమించిన సొంత ఆస్తిని వున్న వాళ్ళు వదులుకుంటారా? హక్కు వదులుకోరు.

పంపిణీ అయిన భూమిని పేద జనం సొంతం చేసుకోక ఊరుకుంటారా? పేటంతా పలుగూ, పారా ఎత్తుకొని సాగు కోసం బయలుదేరుతారు.

కర్రిలు లేస్తాయ్ ... బుర్రిలు పగులుతాయ్....బలమున్న వాడిదే రాజ్యం...

చివరకు తేలేది రక్తపాతం.

హింస... హింస....హింస

ఆలోచిస్తున్న కొద్దీ చక్రివర్తిగారి హృదయం రగులుతోంది.

ైలిచాంగ్లనే వెళ్ళి హింసని పరిత్య చెప్పాలని అవసరం లోకానికి చాటి

"భోఆయకినకి అనిపించింది.

ంగారు తోన్నాని తేస్తారా ?" పార్వతమ్మ

లోకపల్లించే కేకేపింది.

పోతుంం అంతా హింసతో అట్టుడికి కాకరశే తను హాయిగా పప్పు, చారు, వి స్తరోకాయవేపుడు, గోంగూర పచ్చడి ల్లి వేయించుకుని హాయిగా భోం చేయ్యటమా ? నో—నో

"ఆకలి లేదే" అని అరిచారు జవాబుగా.

"వార్తలు భోంచేస్తున్నారుగా. మీకు ఆకలెందుకుంటుంది" అని సాగతీసింది పార్వతమ్మగారు.

అంతలో గేటు దగ్గర "మాష్టారూ ! కరివేపాకు" అంటూ వచ్చాడు పక్కింటి రైల్వే గుమాస్తాగారి ఆఖరి కొడుకు.

"దాందేవుంది ! చక్కగా కోసుకువెళ్ళు, నాలుగు రెబ్బలు మాకూ్కడా దూసిపెట్టి వంటింట్లో ఉంటుంది దొడ్డమ్మకియ్యి" అంటూ కుర్చీలోంచి లేచివెళ్ళి గేటు తీసి వచ్చారు చక్రవర్తిగారు.

పక్కింటి రైల్వే గుమాస్తాగారి ఆఖరి వెధవ ఓ సిసింద్రీ! కాలు నేలమీద నిలవదు వాడికి.

కరివేపాకు కొయ్యడానికి విర్రవీగుతూ వాడు నడుస్తుంటే హఠాత్తుగా ఇందాకటి కండచీమ సంగతి గుర్తొచ్చింది చక్రవర్తిగారికి.

"ఆగరా ఆగు .. అక్కడేఆగు" అని ఆదుర్దాపడుతూ ఆపేశారు వాణ్ణి.

"ఏంటి మాష్టారు !...కండచీమ కుట్టినట్లు అరిచారూ ?" అంటూ ఆగిపోయి వికవిక నవ్వాడు వాడు.

"చీమ కోసమేరా నాయనా ఆపాను నిన్ను ...అదిగో నువ్వు నడిచే దారిలో ఓ చిట్టి చీమ వుంది. వెర్రిముండ బెల్లం ముక్కని కలుగులోకి లాక్కుపోడానికి యిందాకటి నించీ అవస్థలు పడుతోంది. కాస్త చూసుకుని నడువ్" అని హెచ్చరించారు చక్రవర్తిగారు.

"చీమని చంపకుండా నడవమంటారా! గొప్ప చిక్కే పెట్టారు....కరివేపాకు చెట్టు నిండా చీమలుంటాయని మీరెక్కడా చదవలేదా మాష్టారూ?...."

"అందుకే కరివేపాకు చెట్టు ఎక్కొద్దు. అక్కడ కర్రుంటుంది. దానితో నాలుగు రెబ్బలు విరుచుకో .... ఇంకో విషయం— నన్ను మాష్టారూ అని పిలవొద్దు — నేను రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ని."

"అలాగలాగే మాష్టారూ" అంటూ సిసింద్రీ చీమ మీంచి అవతలకి గెంతి కరివేపాకు చెట్టున్న దొడ్లోకి పరుగు తీశాడు.

చీమకి ఆయాసం వచ్చినట్టుంది. బెల్లం ముక్కని నేల మీద వదిలేసి దాని పక్కన నిలబడింది—లేదా కూర్చుంది. బహుశా ఊపిరి ఉగ్గపట్టి దమ్ముపడుతోందేమో!

చీమలకి ఆయాసం వస్తుందా?

చీమలు కూర్చుంటాయా?

ఇంత మంది సైంటిస్టులున్నారు—ఎవరైనా యీ విషయం రిసెర్చి చేశారా?

చేసే వుంటారు అనుకున్నారు చక్రవర్తిగారు.

ం ం ం ం

కరణంగారు ఓ సారి చదివి పెట్టారు ఆ ఉత్తరం. ఐనా రావులుగాడికేదో అనుమానం, "ఎందుకేనా మంచిది. ఇంకోసారి గంగులు కొడుకు నర్సింహం చేత సదివిద్దాం. అనుమానం తీరిపోద్ది" అనుకుని పట్నానికి బయలుదేరే ముందు గంగులు ఇంటికేసి నడిచాడు రావులు.

గంగులు చెప్పులు కుడతాడు. ఎందుకంటే వాడు అసలు చదుకోలేదు. గంగులు కొడుకు నర్సింహం చెప్పులు అరిగేలా తిరుగుతాడు. ఎందుకంటే వాడు కొద్దిగా చదువుకున్నాడు. తిరిగి తిరిగి ఉజ్జోగం దొరక్క పట్నం పారిపోయాడు వాడు. ఐదేళ్ళ తరవాత పాతికేళ్ళ వయసులో కండలు తిరిగిన కొండలా వాడు మళ్ళీ ఆ ఊళ్ళో అడుగు పెట్టాడు. ఒచ్చిన వాడు

## కన్నీరు మర్చిపోయాను

తెలియక ఏ దిక్కో
దిక్కుల కోసం వెతుక్కుంటూ
మోసాలకి ద్వేషాలకి
లేవు ఎల్లలన్న సంగతి మరిచి
గుండీలు తీసి
గుండెల్ని గుమ్మం ముందు పరిచి
ఆహ్వానించాను అందర్నీ
అందుకే
నరాలు సాగి
గుండెల్నిండా తూట్లు నిండి
గుండు సూదుల్ని
కళ్ళరెప్పల్లోంచి లాగుతుంటే
కన్నీరు కూడా
కార్చటం మర్చిపోయాను

**భైరవయ్య**

ఒచ్చినట్టు లేదు. గూడెం అంతా తిరిగి యిది ఊరా శ్మశానమా? అన్నాడు.

ఊళ్ళో వున్న కరెంటు దీపాలు గూడెంలో ఎందుకు లేవు అన్నాడు.

"మా తాత సెప్పులు కుట్టేవాడు. అప్పుడు స్వతంత్రం ఒచ్చిన కొత్తలో మా తాత సచ్చిపోడు. అప్పుడు మాకు పూర పాకుండేది. ఇప్పుడు స్వతంత్రం ఒచ్చేసి అబ్బో శానా ఏళ్ళయినాది. ఇప్పటికీ మా నాన్న సెప్పులే కుడతన్నాడు. కాదని కొద్దో, గొప్పో సదుంకొన్నందుకు ఉజ్జోగం లేక తిరగతన్నాను. ఐతే సొతంత్రం ఎవురి కొచ్చినట్టు?" అని అడిగాడు.

"అప్పుడిదిగో యీ రావులు మావ నాయన కాముడు తాత వీర్నాయుడిగారి రెండెకరాల మడి సెక్క కౌలు చేసే వోడంట. వీర్నాయుడిగారి అబ్బాయి యిప్పుడు పట్నంలో బంగ్లాలో వున్నాడు. కాముడి తాతలాగే మా రావులు మావ మాత్రం యింకా మట్టి పిసకతన్నాడు. తన కొడుకుల చేత కూడా మట్టి పిసికిస్తున్నాడు. ఇప్పుడర్థమైందా సొతంత్రం ఎవురి కొచ్చిందో" అని మర్మం విప్పాడు.

అదేటో నర్సింహం ఏం మాట్లాడినా గప్పతర్కం గుంటుంది.

ఐనా ఆడుమంచోడు—ఆడి పట్నం మాటలు అర్థంకావుగాని.


ఆడు సెప్పాల ఈ ఉత్తరంలో ఏట కాను....గంగులు పాక పదడుగులుందనగా నర్సింహం ఎదురుగా కనిపించాడు పట్నం పంట్లాము, గళ్ళకమీజులో.

"బిడ్డా ఉత్తరముక్క సదివిపెట్టు" అంటూ ఉత్తరం నర్సింహులుకి అందించాడు రావులు.

వాడు ఉత్తరం చదివి రావులు కేసి జాలిగా చూశాడు. "మీ కామందు కౌలు నించి నిన్ను తప్పించాలని పట్టుదలగా ఉన్నాడు. కితం తుఫానుకి పంటపాడయి అయిపేజు ఎగ్గొట్టే నందుకు కచ్చ"

"గోరం....గోరం... నూడు నర్సింహం బాబూ! నానూ నా కొడుకులూ కలిసి ఆ పొలాన్ని పండిత్తన్నాం, పంటకీ పంటకీ మధ్య జనుమో, పచ్చగడ్డో పెంచి అమ్ముకుని పొట్టలు పోసుకొంటున్నాం....పండిన దాంటో ఖర్చులుపోను మిగిలింది గింజ బాకీ లేకుండా అయ్యగోరికి పటా తీరత్తన్నాం.. ."

రావులు గోడు వినడం నర్సింహానికి చిరాగ్గా ఉంది. "పేదోళ్లకెపుడూ న్యాయం జరగదు ఈ దేశంలో... అందుకే నంగమెడదామన్నా, పెద్దోడివి నువ్వున్నా కలిసొత్తే ఆలోచించి పాలా సెయ్యొచ్చు—వస్తా" అంటూ వెళ్ళిపోయాడు నర్సింహులు...




"సంగమెడితే సద్దికూడా దొరుకుద్దా....అయ్యగోరి కాళ్ళ మీదడతాను ఇంకోసారి"

అనుకున్నాడు రావులు.

○ ○ ○ ○


"మాటతప్పే వాళ్ళంటే నాకు చిరాకు" అన్నారు చక్రవర్తిగారు.

"ప్రకుర్తి శీతకన్నేస్తే పేదోల్లం మాట తప్ప కేటిసేస్తాం బాబూ! అయివేజు కట్టలేనన్నాను. కట్టనన్లేదు మారాజా.... వొచ్చే సంకురాంతికి మొత్తంవాకీ గింజలు తీరుత్తాను—" రావులు వేడుకొన్నాడు, చేతులుజోడించాడు.

"ఇస్తావురా—ఇవ్వలేవని నేనన్నానా! సత్యం వద....ధర్మం చర అన్నారు. సత్యమునే పలుకవలెను. ధర్మమునే ఆచరించవలెను. అదీ పెద్దలు చెప్పినమాట, ఏదీ మాటమీద నిలబడ్డావా? గాలి వానొచ్చి పంట పాడైందని చెప్పి అయివేజు ఎగగొట్టి మాట తప్పావు-అందుకే తప్పుకోమంటున్నాను కౌలునించి," ఇహం పరం రెంటి విలువల్నీ తత్వాలనీ కలనేసి అందమైన రసగుళికలాంటి పదాల్లో చిలక్కి చెప్పినట్లు చెప్పారు చక్రివర్తిగారు

"బాబ్బాబు మీ పెద్దలికి నా పెద్దల్కి... మీకునన్నూ కలిపిన నేలతల్లి బాబూ అది. ఆ రెండకరాల మడిచెక్కకి నేను బిడ్డని, దాన్ని నమ్ముకుని ఇద్దరు బిడ్డల్ని కన్నాను, అల్లకి రేపో మాపో పెల్లిల్లు సేనేస్తే ఇల్లు కలకల లాడద్దని ఇదవుతున్నాను. ఇప్పుడు నన్ను ఈ కౌలునించి తప్పిస్తే ఆల్లు నకనక లాడిపోతారు శక్రివర్తిబాబూ...." అంటూ చక్రివర్తిగారి కాళ్ళమీద పడబోయాడు రావులు.

"పవిత్రా ఆచారవ, అసింటా.... అసింటా..." అంటూ ఒక ఘోర కలిని జరగకుండా అరిచి ఆపేసింది పార్వతమ్మ! ఈ వ్యవహారం నలిగింది ఇక చాలు. ఇక తెంపెయ్యాల్సిందే అనే కృతనిశ్చయంతో విసురుగా వచ్చిందావిడ.




"ఏనా గంటనించీ అలా నాన్చుతారే గాని వ్యవహారం తేల్చరేం. ఉన్నమాట సూటిగా చెప్పెయ్యండి. ఏం? తలకొట్టి మొలేస్తాడా?" అని చక్రవర్తిగార్ని ఓ దులుపు దులిపేసింది వస్తూనే.

చక్రవర్తిగారు కంఠం సవరించుకొన్నారు— "ఆ పొలంమీద. ఆ ఊరివాడే వెంకన్న .. మరో రెండు బస్తాలు ఎక్కువిస్తానన్నాడు. వాడికి రాసేస్తున్నా కౌలు చీటీ. ఆ రెండు బస్తాలూ నువ్విస్తావా సరి లేకపోతే. .."

"వెంకన్న పెద్దరైతే. . తుఫానొచ్చినా వరదొచ్చినా మీ అయివేజు మీకిత్తాడు . . రైతే బాబూ....కానీ ఇన్నేళ్ళ నాశ్రమ ముందు ఆడిచ్చే రెండు బత్తాలే మీకు ఆత్రదా....ఇసారించండి." అన్నాడు రావులు దీనంగా.

"ఇచ్చుకోలేకపోతే తప్పుకో.. " చక్రవర్తిగారి ముఖం ఎర్రబారింది.

తగూ బాగానలిగి తెగిం తరవాత మరి రావులుకి ఆశ చచ్చిపోయింది. వెళుతూ వెళుతూ ఆ ఇంటికేసి చూశాడు. తన కొడుకుల్ని చూసుకున్నట్లు అనిపించలేదు ఈసారి.

"రేపు పూరెళ్ళి కౌలుకి వెల్లు చీటీ రాయించుకు రండి, కరణం మునసబులకి నాలుగు డబ్బులు పారేస్తే వాళ్ళేరాసేస్తారు," అంది పార్వతమ్మ గుంభనగా.

"నాకు తెలుసులేవే" అన్నారు చక్రవర్తిగారు జనాంతికంగా.

"అమ్మయ్య సమస్య విడింది" అని నిట్టూర్చారు ఇద్దరూ.

"ఇక లేవండి భోజనానికి" అంటూ పార్వతమ్మ వంటింట్లోకి దారి తీసింది

జనవరి ఎండ అప్పటికి తీక్షణమై చక్రవర్తిగారి కడుపుని హింసించడం ప్రారంభించింది.

హింస ఆయనకు గిట్టదు. వెంటనే కడుపుని నింపదలుచుకుని "ఒస్తున్నా" అని కేకేశారు.

చదువుతున్న "ప్రగతి పథంలో పల్లెసీమలు" వ్యాసాన్ని మధ్యలో ఆపేసి పత్రికమడిచి కళ్ళజోడు సర్దుకుని కుర్చీలోంచి లేచి ఇంట్లోకి దారి తీసారు చక్రవర్తిగారు.

ఆయన కాలికింద పడినలిగి పోయింది కలుగులోకి ఆహారాన్ని ఈడ్చుకెడుతున్న నల్లటి కండచీమ! ❋

**జ్యోతి కథల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 116 పొందిన కథ!**